# నారీచోరుడు

'కీర్తిప్రియ'

వీధితలుపు తట్టిన శబ్దం వినపడింది. 'ఒరే చిన్నా' అని ఓ గావుకేక పెట్టి మా చిన్నమ్మాయిని వీధితలుపు తీసి ఎవరో చూడమన్నాను. గోడనున్న గడియారంలో రెండు గంటల పదినిమిషాలయింది. తడిసిన తట్టివేళ్ల దాపలనుండి గాలి చల్లగా వచ్చి మెల్లగా స్పృశించిపోతూంది. నిప్పులు చెరుగుతున్న ఎండలో ఆ వచ్చినవ్యక్తి ఎవరా అని ఆలోచిస్తున్నాను.

"కృష్ణమూర్తిగారింటి బుచ్చి వచ్చేడు నాన్నా. మీతో ఏదో చెప్పుతున్నారట" అన్నాడు మా చిన్న. "లోపలికి రమ్మను" అన్నాను.

బుచ్చి నా స్నేహితుడు కృష్ణమూర్తి మేనల్లుడు. పన్నెండు పదమూడు సంవత్సరాల వయసుంటుంది. పొట్టిగా, దుబ్బుగా, చాలా చలాకీగా వుంటాడు. తెలివైనవాడు కూడా. అతని పూర్తి పేరేమిటోగాని వాళ్ల మేనమామ యింటిలో పిలిచినట్లే నేనూ "బుచ్చి" అని పిలుస్తుంటాను.

"ఏం! బుచ్చీ యిలా వచ్చావు?" అన్నాను.

"మామయ్య మిమ్మల్ని రమ్మన్నారండీ."

"ఏం! ఏంటి సంగతి?"

"ఏమో తెలియదండీ. మిమ్మల్ని అర్జంటుగా రమ్మని చెప్పమన్నారు. ఉత్తరం ఏదో చూస్తూ అటూ యిటూ గదిలో తిరుగుతున్నారు. చిరాకుగా వున్నారు." అతనితో కూర్చువచ్చింది. నాకు ఆత్రుత ఎక్కువైంది.

"సరే నేను వెంటనే వస్తానని నువ్వు వెళ్ళి చెప్పు" అన్నాను.

"అలాగేనండీ" అంటూ వెనుకకు తిరిగి వెళ్ళిపోయేడు. ఎండను వచ్చిన పిల్లణ్ణి మంచినీళ్లు అయినా తాగమని అననందుకు బాధపడ్డాను. బట్టలు మార్చుకుని సైకిలుమీద బయలుదేరేను, కృష్ణమూర్తి యిల్లు అట్టే దూరం లేనప్పటికీ.

రెండుగంటలు దాటినప్పటికీ ఎండ యింకా తీక్ష్ణంగావుంది. దూరానికి తారు రోడ్డు పరచిన రేకులా వుంది. గాలి సుడులు లేచి తారురోడ్డుమీది కొద్దిపాటి ధూళిని ఎక్కడికో తీసుకుపోయి విడిచిపెడుతూంది. బాంబులుపడిన మర్నాడులా వీధులు నిర్మానుష్యంగా వున్నాయి. రోజూ వచ్చేవాడిని నిన్నసాయంత్రం రాలేదనా? అయి వుండదు. అలాఅయితే మిట్టమధ్యాహ్నం రమ్మనడు. అదును ఉత్తరమే కారణం. ఏముంటుంది ఉత్తరంలో? పెళ్ళి సంబంధం ఆగిపోయిందా? పెళ్ళికొడుక్కి... వెర్రి ఆలోచనలు. ఎప్పుడు అపశకునపు ఆలోచనలే. మంచి ఆలోచన ఒక్కటుండదు. పెళ్ళికొడుక్కేం. నిక్షేపంలా వున్నాడు ఆవేళ. గుండెలమీద గుద్దితే చెయ్యి నొప్పెట్టేలా వుంది శరీరం. ఏమో రోజులు, 'ఒడ్డూ డాక్టరు' ఏరోగం లేకుండా నలభైఏళ్ల వయసప్పుడు పోతాడని ఎవరైనా అనుకున్నారా?......ఛా! ఛా! మళ్లీ అవే ఆలోచనలు. ఇంక ఆలోచించకూడదు. కూడదు... మళ్ళీ ఆలోచనలు. వెనుకనుండి వస్తున్న కారుహారన్ వినబడ్డది. రోడ్డు ఎడమ పక్కకు సైకిలు తప్పించి ఎదుటికి చూసేను. రోడ్లు కొత్తగా కనబడ్డాయి. కొద్దిదూరంలో పచ్చని తోరణాలతో పందిరి కనపడుతూంది. కొత్తగా వెల్ల వేసిన గోడలతోనూ, రంగులువేసిన తలుపులతోనూ, వీధిలో చక్కని పెళ్ళిపందిరితోనూ మా కృష్ణమూర్తియిల్లు కొత్త శోభ చేకూర్చుకుంది.

సైకిలుదిగి పందిరిలోకి వెళ్ళేటప్పటికి ప్రాణం లేచివచ్చినట్లయింది గేటుతీసుకొని లోపలికి వెళ్ళి లోపలి పందిరరాటకు సైకిలు చేరవేసి హాలువైపు వెళ్ళేను. తలుపులు వేసి వుండడంచూసి, చేతిలో కవరు పట్టుకుని అటుయిటు చిరాకుగా తిరుగుతున్నాడు కృష్ణమూర్తి. నన్నుచూసి "రావోయ్! రా! రా! అక్కడ నిలబడిపోయావేం?" అన్నాడు. లోపలికి వెళ్లేను.

"ఏం ఆందోళనగా వున్నట్టున్నావు! ఏమిటా ఉత్తరం? ఎక్కడినుండి? ఏముంది అందులో?" వరసగా అడిగేస్తున్నాను. కుర్చీ లాక్కుని కూర్చున్నాను. గదిలో వున్న రౌండుటేబిలుదగ్గర కుర్చీలో కూర్చుంటూ "పెళ్ళికని చేస్తున్న యిన్ని ప్రయత్నాలు శుద్ధ దండగ అయిపోయాయి" అన్నాడు కృష్ణమూర్తి. అతనిమాటలలోనూ మొహంలోనూ కోపం, బాధామిళితమై యున్నాయి.

"ఏమిటి సంగతి?"

"చూడు" ఇంతసేపూ చేతిలో వున్న కవరు టేబిలుమీద పడేశాడు. తెల్లనికవరు మీద కృష్ణమూర్తి ఎడ్రసుంది. లోపల పుస్తకం మధ్యపెట్టి మాపుగా చేసినట్టున్న ఎర్రరంగు ఉల్లిపొర కాగితముంది. దాని మీద నల్ల సిరాతో ఉత్తరం వ్రాసివుంది. కాగితం తీసి చదువుతున్నాను కొద్ది కష్టంతో.

"మహారాజశ్రీ కృష్ణమూర్తి పంతులు గారికి నమస్కారములు—

అయ్యా! మీరు యీ నెల 15వ తేదీని రాత్రి 2-35 గం||కు మీ అమ్మాయి సుశీలకు వీరవరంగ్రామ కాపురస్తులయిన సుబ్రహ్మణ్యం అనే అబ్బాయికిచ్చి వివాహం చేయ నిశ్చయించినట్లు నాకు తెలుసు. ఈ వివాహం నేను జరుగనీయదల్చుకోలేదు. కావున వివాహం జరిగేనాడు సరిగ్గా మంగళసూత్రం కట్టే సమయానికి నేను నా అనుచరులతో వచ్చి మీ అమ్మాయిని ఎత్తుకొని పోయెదను. పోలీసులను రప్పించటం మొదలగు వృథా ప్రయత్నములు చేయవలదు. జాగ్రత్త. ఇట్లు,

"భయంకర నారీచోర"

గుండె ఆగినంత పనయింది. ఎవడీ భయంకర నారీచోరుడు. ఎవడింత సాహసి! ఎప్పుడో డిటెక్టివ్ నవలలో చదివేం, అమ్మాయిల్ని ఎత్తుకు పోయే ముసుగుమనుషుల్ని గూర్చి. కాని వీడెవడు [illegible]


గడియారము రు.6/- మాత్రమే.



15 జ్యూయల్స
10 సం|| గ్యారంటీతో స్ట్రైగరీ
రు 6/- గడియారము కరీ కొనుండి
సంతృప్తిపడని డబ్బు వాపసు
HillmanTradingCo (A.P.W)
P Box No 1099 Delhi

కళాబ్దంలో. మా పట్టణంలో దొంగలూ, గజదొంగలూ వుంటే వుండనూ వచ్చు, హత్యలూ అపరాధాలూ జరిగితే జరగనూ వచ్చు. కాని పెళ్ళిపీటలమీద ఆడపిల్లల్ని ఎత్తుకుపోతాం అనే వాళ్ళుంటారన్న సంగతి నాకు తెలియనే తెలియదు. నిజంగా ఏం చెయ్యడం. కృష్ణమూర్తి ఆందోళన అర్థమయింది. ఈ కాలపు అమ్మాయిలు సినీమాలు చూసి ప్రేమ వ్యవహారాల్లో ఎలా దిగుతున్నారో కొన్ని సంఘటనలు జ్ఞాపకం వచ్చాయి. కొంపదీసి కృష్ణమూర్తి కూతురు ఎవడినో ప్రేమించ లేదుకదా. వాడే యీ భయంకర నారీచోరుడేమో. భయపడి పెళ్ళి ఆపేస్తే సావకాశంగా వాళ్ళ పెళ్ళి గురించి ఆలోచించుకోవచ్చునిగాని యీ ఎత్తు వేశాడేమో...కృష్ణమూర్తిని అడిగితేనో. ఏమని అడుగుతాం. ఏమయ్యా! మీ అమ్మాయి ఎవరినైనా ప్రేమిస్తోందేమో కనుక్కున్నావా? ప్రేమలేఖలు వ్రాస్తుంటుందేమో చూశావా? అని అడగనా. ఎంత స్నేహమయినా అలాగ ప్రశ్నించ వచ్చా? ఇంతకీ అసలు ఆ అమ్మాయి ఎంతో బుద్ధిమంతురాలని, స్కూలు ఫైనలు వరకు చదువుకున్నా గర్వం పెడసరం లేకుండా వినయ విధేయతలతో ప్రవర్తిస్తుందని అందరిలోనూ ఏదో ఒక తప్పు చూపెట్టే మా ఆవిడే అంగీకరించింది కదా. అటువంటిపిల్ల ప్రేమవ్యవహారాల్లో చిక్కుకుంటుందా? కిట్టనివాళ్ళెవరయినా వేసిన ఎత్తేమో.

"ఏమిటి ఆలోచిస్తున్నావ్. ఏమన్నా మొదలూ తుదీ దొరికిందా?" అన్నాడు కృష్ణమూర్తి.

"నాకేం తెలియడంలేదు. అంతా అయోమయంగా వుంది. రామారావుగారు కూడా వస్తే బావుణ్ను. వాళ్ళకిలాంటి చిక్కులు విడదీయడం సులభం!

రామారావుగారు సబ్ యిన్‌స్పెక్టరుగా పని చేస్తున్నారు. కృష్ణమూర్తి వుంటున్న వీధిలోనే వుండడాన్నీ, కృష్ణమూర్తికి ఆ వీధిలో పలుకుబడి వుండడాన్నీ ఆయనకు కృష్ణమూర్తితోనూ, తద్వారా నాతోనూ, పరిచయమేర్పడింది. ఏవో పనులుంటేనే తప్ప లేకపోతే ముగ్గురం రోజూ సాయంత్రం కృష్ణమూర్తి యింటి దగ్గర కబుర్లు పెట్టుకుని కూర్చుంటాం. రామారావుగారు కబుర్లపోగు. జీవితం అంటే లెక్కలేని రకం. ప్రతీ విషయం తేలికగా తీసుకుంటారు.

కృష్ణమూర్తి తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. నాకు అసలు ఏమీ తోచలేదు. ఇది ఏదో ప్రేమలేఖలపర్యవసానమేనని నాకు గట్టి నమ్మకం. కాని ఎలా అడగడం. ఏమని అడగడం.

'అహహ...' నవ్వు వినపడ్డది వీధిలో. నవ్వుకుంటూ స్థూలకాయంతో లోపల అడుగు పెడ్తున్నారు రామారావుగారు. ఆలోచననుండి తేరుకుని గుమ్మంవైపు చూశాం.

"ఏమండీ! పెద్దలు నిన్న దర్శనభాగ్యం లేకుండా చేసేరు" అన్నారు రామారావుగారు గుమ్మంలో అడుగు పెడుతూ. నేను వెంటనే సమాధానం చెప్పలేదు. రామారావుగారి వెనకనే యింకొక అబ్బాయి వున్నాడు. అందంగా వున్నాడు. శుభ్రంగా యిస్త్రీ చేసిన దుస్తులు వేసుకుని నున్నగా క్రాపు దువ్వుకుని కాలేజీవిద్యార్థిలా వున్నాడు. వయస్సు 20, 22 దగ్గరలో వుండొచ్చు. అనుమానంగా గది నలుమూలలు చూస్తున్నాడు. రామారావుగారు వెనక్కి తిరిగి అతన్ని రమ్మని పిలిచి మాకు పరిచయం చేశారు.

'ఈ అబ్బాయి మాకు మేనల్లుడవుతాడండీ బెజవాడ కాలేజీలో బి. ఏ. పరీక్షకు వెళ్ళాడు; మొన్న యీమధ్య జరిగిన పరీక్షలకి'.

'అలాగా ఎప్పుడు వచ్చారేమిటి?'

'రావడం నిన్ననే వచ్చాడు. నిన్న సాయంత్రం నాతో రమ్మంటే పిక్చరుకి పోతానన్నాడు. మావాడికి సినీమాల పిచ్చి జాస్తీలెండి. సినీమారంగం గురించి ఓ పరీక్ష పెడితే ఇండియాకే ఫస్టు వస్తాడు. ఆ!'

'ఈయన్ని ఎక్కడో చూసినట్టుంది?' అన్నాడు కృష్ణమూర్తి.

"ఆ! అన్నట్టు చెప్పటమే మరిచాను. నా తెలివి చూడండి. నిన్నరాత్రి మీ భోగట్టా, మనం రోజు కలుసుకోవడం, అవి చెప్పుకువస్తే, 'అలా చెప్పేవు కాదేం మామయ్యా. నాన్నగారు ఇక్కడ పని చేస్తున్నప్పుడు వారి పక్కింటిలోనే వుండేవాళ్ళం. రోజూ వాళ్ళింటికి వెళ్ళి ఆడుకునేవాణ్ని' అన్నాడు."

'ఎవరూ! ఇంజనీరు సుబ్బారావుగారి రమణవటోయ్. అప్పుడే ఎంత పెద్దవాడివయ్యావ్, పోల్చుకోలేకుండా. నాన్నగారూ వారూ కులాసాయేనా?'

'ఆ! కులాసాయేనండి'

'నాన్నగారెక్కడ?'

'క్రిందటి సంవత్సరంవరకూ బెజవాడండీ. ఇప్పుడు అనంతపూర్‌లో వుంటున్నారు. నేను బెజవాడలోనే హాస్టల్లో వుంటున్నాను."

'నాకు ఎందుచేతో రమణను చూస్తే అనుమానం కలిగింది. అతనే 'భయంకరనారీచోర్' గారేమోనని. అతనా యువకుడు. అందులో సినీమాల సారం బాగా వసాళాని కొక్కన పెద్దమనిషి అని వాళ్ళ మేనమామే సర్టిఫై చేస్తున్నాడాయె. అన్నిటికీ మించి సుశీలా ఇతనూ చిన్ననాటి స్నేహితులట. ఇంకేం! ప్రేమలేఖలు వ్రాసుకోవడానికి అన్ని హంగులు కుదిరాయి. ప్రేమించుకోడానికి ఆటంకాలు ఏమీ లేవు...ఎందుకు లేవూ? ఎప్పుడో చిన్ననాటి స్నేహం. పెద్దయ్యేక మరచిపోయే వుంటారు. అయినా చిన్నప్పుడు సరదాగా ఆడుకున్న యిరుగుపొరుగుల పిల్లలందరూ పెద్దయ్యాక ఒకర్నొకరు ప్రేమించేసుకుంటున్నారా? సినీమాలలో తప్ప...కాని మరి పెళ్ళి లేపోనూపో అవుతుందనగా ఎందుకు వచ్చేడు. సుశీల ఉత్తరం వ్రాసి వుంటుంది.

'ఉత్తరం గురించేనటండీ అంత తీవ్రంగా ఆలోచిస్తున్నారు.' అన్నారు రామారావుగారు.

'అబ్బే! అబ్బే! ఆ! ఆ! దానిగురించే. మీకెలా తెలిసింది ఉత్తరం గురించి?'

'అంత అలా తన్మయులై పోయారన్న మాట. ఇప్పుడే కదూ కృష్ణమూర్తిగారు చెబుతా.'

'నేను వినలేదండీ. ఇంతకీ మీ అభిప్రాయం?'

'అభిప్రాయానికేం వుంది. ఎవడో అల్లరి వెధవ వ్రాసివుంటాడు. వాటిని లెక్క చేసేదేంటి.'

'అంతే నంటారా?' అన్నాడు కృష్ణమూర్తి. అంత డబ్బున్నదన్న మాటేగాని ఏవరేం చెప్పినా వినేసేరకం. అలా అని పూర్తిగా వ్యవహారజ్ఞానం లేనివాడు కాదు.


'అంత సునాయాసంగా కొట్టివేయవలసింది కాదండీ. పూర్వంలా లేవు రోజులు' అన్నాను కొత్తఅబ్బాయిని ఓ కంట చూస్తూ.

'ఏదండీ. ఉత్తరం నన్ను చూడనిస్తారా?' అన్నాడు రమణ; ఏం ఎరగని బుద్ధిమంతుడిలా.

ఉత్తరం తీసి చూపేడు. నేను అతణ్ని



కాశ్మీరు శాలువ
రు. 2-8-0
మాత్రమే
96" × 54", కొంతగలకాశ్మీరు శాలువ రు 2-8-0 లవు వస్తోంది. పోస్టేజీ అదనం. స్టాకు పరిమితంగా ఉంది. విలాసం ఇంగ్లీషులో వ్రాయండి:
KASHMIRI SHAWL HOUSE,
Durgiana (A. P. W.) Amritsar.



రామేశ్వరాలయంలో నందీశ్వర విగ్రహం.

## ★ నారీచోరుడు ★

పరిశీలనగా చూస్తున్నాను. రామారావు టేబులుకింద కాళ్లు పూర్తిగా చాపి సిగరెట్టు పొగ విలాసంగా వదుల్తున్నారు. టేబులుమీద సోచేతులు ఆన్చి అరచేతులలో తలపెట్టుకుని తీవ్రంగా ఆలోచిస్తున్నాడు కృష్ణమూర్తి. తన పరువు యీ పెళ్లి వల్ల ఏ మంట కలుస్తుందో అని ఎంత బాధ పడుతున్నాడో మరి.

ఉత్తరం జాగ్రత్తగా చూసి కవరులో పెట్టేసి, మళ్లీ తీసిచూసి కవరుమీద ఎడ్రసు చూసి, కవరులో ఉత్తరం పెడుతూ, 'ఇలా కూర్చుంటే లాభంలేదు. కర్తవ్యం ఆలోచించాలి' అన్నాడు రమణ. కృష్ణమూర్తి చేతులు టేబులుమీద పడేసి తలెత్తి అతని వంక చూసేసు.

'చూడండీ. మీరు ఉత్తరం ఎప్పుడు చూశారు?' అన్నాడు రమణ.

'కాఫీ తాగుతుండగా'

'ఎక్కడ చూసేరు?'

'టేబులుమీద'

'టేబులుమీద వుంటే? ఎవరైనా తెచ్చి యిచ్చారా?'

'ఎవరూ తేలేదు. టేబులుమీద నా ఎడ్రసుతో వుంటే చూసేను.'

'ఏమిటిరా యీ అడ్డదిడ్డ ప్రశ్నలు డిటెక్టివ్ నవలల్లో డిటెక్టివ్ లాగ' అన్నారు రామారావుగారు. అక్కడికి ఆయన ఏ కేసులోనూ అలా ప్రశ్నించనట్టు.

'ఉండు మావయ్యా. ఏదీ సీరియస్ గా తీసుకోవేం నువ్వు' అన్నాడు రమణ.

'చూడండీ మీరు కాఫీ తాగకముందు ఎక్కడ వున్నారు?'

'పక్క గదిలో పడుకున్నాను.'

'ఈ గదిలోకి మీకు మీరుగా వచ్చేరా? ఎవరైనా ఏ దైనా పనిమీద పిలిచేరా?'

"మా బుచ్చి నే పడుకున్న గదిలోకి తొంగిచూసేడు. ఎందుకని అడిగేను. అప్పుడే మెలకువవచ్చి మంచంమీద ఆలోచిస్తూ పడుకుని వుండడాన్ని, వాడు గదిలోకి చూడడం చూసేను. 'కాఫీ తెమ్మంటారా?' అని అడిగేడు. తెమ్మని చెప్పి యీ గదిలోకి వచ్చి కాఫీ తాగుతూ వున్నప్పుడు టేబిలు మీద ఉత్తరం చూసేను."

'బుచ్చి ఎవరూ?'

'మా మేనల్లుడు. ఇక్కడ చదువుకుంటున్నాడు.'

'ఒకసారి పిలిపిస్తారా?'

'ఆ!.. బుచ్చీ!...బుచ్చీ! యిలా రా ఒకసారి.' అన్నాడు కృష్ణమూర్తి. చూస్తూ చూస్తూ బుచ్చిమీద నేరం తోసెయ్యడానికి చూస్తున్నాడేమో ననిపించింది నాకు. రామారావుగారి వాలకం కూడా చూస్తుంటే యీ యిద్దరూ కలసి ఏదో నాటకం ఆడుతున్నారేమోనని అనుమానంగా వుంది.

'వస్తున్నా మావయ్యా' అని లోపల నుండి మాట వినపడింది. కొద్దిసేపటిలో తలుపు తెరచుకుంది. బుచ్చి వచ్చాడు తలుపు మళ్లీ దగ్గరకు వేసేస్తూ.

'ఏం! మావయ్యా?'

'చూడు ఆ రమణగారికేవో కావాలట, తెచ్చిపెట్టు'

'అబ్బ అబ్బ! ఆఁ ఎంతసేపూ బజారుకు గాని వెళ్ళావేమోనని'

'వెళ్తానండి. మీకేం కావాలో చెప్పండి'

'అయితే ఒక కాగితం మీద వ్రాయి. ఒక సెట్ కేరమ్సు పిక్కలూ'

'అవేందుకురా యిప్పుడు' అన్నారు రామారావుగారు.

'కావాలి మావయ్యా'

'ఉండండి తెల్ల కాగితం తెస్తాను' అని బుచ్చి లోపలకు వెళ్ళేడు. నాకు అంతా అయోమయంగా వుంది. ఇప్పటివరకూ ఆ ఉత్తరం సంగతేమిటో చూడాలని పెద్దకబుర్లు చెప్పిన వాడు యిప్పుడు కేరమ్సు పిక్కలు తెచ్చి పెట్టమని బుచ్చికి పని పురమాయిస్తాడేం. తను ఎలాగా యింకొక అరగంట గంటలో బజారువైపు వెళ్తాడు కదా, అప్పుడు తెమ్మకోలేడూ.

'ఆ! చెప్పండి' అంటూ తను తెచ్చిన ఎక్సర్సయిజు పుస్తకం, మధ్య పేజీ దగ్గర మడిచి పెట్టి టేబిలుమీద పెట్టి పెన్సిలు పుస్తకంమీద పెట్టి రమణ కళ్ళల్లో చూస్తున్నాడు బుచ్చి. రామారావుగారు విసుక్కుని కాబోలు చిన్న మాగన్ను వేస్తున్నారు మెడ ఓ పక్కకు వాల్చి. కృష్ణమూర్తి ఏదో తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

'ఆ! ఏది! ఏది! ఏమిటా పుస్తకం మానోట్సా? ఏం నోట్సు' అన్నాడు రమణ.

'సోషల్ స్టడీస్ నోట్సండీ' అంటూ పుస్తకం రమణ వైపు జరిపేడు బుచ్చి.

'దస్తూరి బాగుందే! ఆ! సరేలే ముందు వ్రాసుకో చెబుతాను' అని పుస్తకం మళ్ళీ యిచ్చేస్తూ 'ఒక సెట్ కేరమ్సు పిక్కలూ' అన్నాడు రమణ.

'తర్వాత'

'తర్వాత, ఓ రెండు సిజరు పేకెట్సూ'

'తర్వాత'

'తర్వాత! తర్వాత!...మిగిలినవి తర్వాత కొనుక్కుంటానులే, యీ వేళటికివి తెచ్చిపెట్టు' అన్నాడు రమణ.

'ఓస్ యింతేనటండీ! వీటికే పద్దు వ్రాయించాలా? ఇవే జ్ఞాపకం వుండవా?' అన్నాడు బుచ్చి. కృష్ణమూర్తి కొంత యీ లోకంలో పడి 'అన్నట్టు చూడు బుచ్చీ! యీ గొడవలో కాఫీలమాటే మరిచాను. కాఫీలు తీసుకొని వచ్చి బజారులో కేవలసిన వేమన్నా వుంటే మనకు కూడా తీసుకురా' అన్నాడు.

'ఆ!' అంటూ ఎక్సర్సయిజు పుస్తకములో పద్దు వ్రాసిన కాగితం చింపుకుని వెళ్ళిపోయాడు బుచ్చి. ఒకసారి ఆ ఎక్సర్సయిజు పుస్తకం అందుకుని చూస్తున్నాడు రమణ. కాఫీమాట వినపడి కాబోలు రామారావుగారు మగత నిద్రలోంచి మందహాసం చేసూ లేచేరు. రమణ ఉత్తరంతీసి పుస్తకంలో ఒక పేజీమీద పెట్టి ఉత్తరం పైపూ పక్క పేజీలో వున్న అక్షరాలవైపూ మాటిమాటికి చూస్తున్నాడు. మొహం గంభీరంగా వుంది. నేను అతన్ని పరిశీలిస్తున్నట్టు అతనికి తెలియడమేలేదు పాపం. చివర్న 'ప్చ్' అని ఎక్సర్సయిజుపుస్తకం టేబిలుమీద తన దగ్గర నుండి జరిపి ఉత్తరం టేబిలు మధ్య పడేసేడు. ఇంతలో బుచ్చి కాఫీ ఫలహారాల ట్రే రెండు చేతులతోనూ పట్టుకుని వచ్చాడు. కాఫీ ఫలహారాలు అందరిదగ్గర పెట్టేసి యింట్లోకి వెళ్ళిపోయాడు. నేనూ, రామారావుగారూ మాత్రం వెంటనే వేడివేడి పెసరట్లకి తలపడ్డాం. కృష్ణమూర్తి కాఫీగ్లాసు దగ్గరకు తీసుకొని గ్లాసు చేతితో పట్టుకుని ఆలోచిస్తున్నాడు. రమణ కాఫీ ఫలహారాలు ఏవీ ముట్టుకోకుండా తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

రామారావుగారు పెసరట్టు చిదిమి నోట్లో వేసుకొని 'డిటెక్టివ్ రమణబాబూ! భయంకర నారీ చోర్ ఆచూకీ ఏమైనా తేలిందా?' అన్నారు పరిహాస పూర్వకంగా. కృష్ణమూర్తి ఏమీ అనలేక బాధగా చూసేడు రామారావు గారివైపు

'సారీ కృష్ణమూర్తిగారూ! నేను మంచి చెడ్డా తెలియకుండా ప్రవర్తిస్తున్నానేమో నా వెర్రిలో. కాని మీరేం బెంగపెట్టు




ఆంధ్ర ఏజెంట్లు : మెసర్సు ... , ట్రేడ్ ఏజెన్సీస్, విజయవాడ.

# ★ నారీ చోరుడు ★

పోకండి. మీ అమ్మాయి పెళ్లి నిర్విఘ్నంగా కొనసాగించే పూచీ మాది. పోలీసు ఉద్యోగి నేనున్నానా, కాస్తో, కూస్తో సహాయపడ గలను. ఇంక ఏతగువులు వచ్చినా ఫీజు పుచ్చు కోకుండా కేసునడిపించే మీ బాల్య స్నేహి తులు వారు ఎలానూ వున్నారు (నన్ను ఉద్దేశిస్తూ). కొంత చురుకుగా ఆలోచించి సాయపడటానికి మా వాడు రమణ ఎలానూ వున్నాడు. ఇంక మీకు యిబ్బంది ఏముంది. చెప్పండి!' అన్నారు రామారావు గారు. నేనుకూడా కృష్ణమూర్తికి ధైర్యం కలుగజేసే మాటలు నాలుగు చెప్పేను. కృష్ణ మూర్తి కొంత తేలికపడ్డట్టు రమణకూడా 'మరేం ఫర్వాలేదులెండి' అనే టప్పటికి కృష్ణమూర్తికి బాగా ధైర్యం వచ్చింది. మేం యింక ఆవేళటి సమావేశం ముగించి లేవ బోతున్నాం.

'ఎందుకైనా మంచిది. ఉత్తరం గురించి పైకి ఎవరికీ తెలియకుండా కట్టుదిట్టం చెయ్యండి. ముఖ్యంగా యింటి లోపల. పెళ్ళినాడు నైట్ డ్యూటీలేని ఓ నలుగురు కానిస్టేబుల్స్‌ను మఫ్తీలో రమ్మంటాను. నేను, రమణ, యీయన ఎలానూ పెళ్లి మందిరంలో వుండ నేవుంటాం. ఫోన్ కాల్ వస్తే వెంటనే రావడానికి సిద్ధంగావుండమని రెండవ సబ్‌యిన్‌స్పెక్టర్కి చెప్పి అన్ని ఏర్పాటులు చేయిస్తాను. ఇంతకీ పెళ్ళికి యింకా ఎన్నిరోజులుంది?' అన్నారు రామారావు.

'ఈ వేళ 10వ తారీఖు, 15వ తేదీ రాత్రి 2-35 గం॥కు పెళ్ళి. అంతా కలిసి అయిదు రోజులుమధ్యవ్యవధి' అన్నాడు కృష్ణమూర్తి.


## బహుమతి రు. 500

(గవర్నమెంటు రిజిష్టర్డు)

**తెల్ల వెంట్రుకలను పోగొట్టును**

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము మాసువాననగల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనము నిచ్చును. ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపక శక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగానెరసివుంటే ఒక సీసా రు. 3-8-0, 3 సీసాలు రు. 9-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/-లు 3 సీసాలు రు. 18/- లు. ఇది పనిచేయదని నిరూపించిన రు. 500/-

GENERAL LABORATARIES,
(H O) P O Rajdhanwar H Bagh)


'ఫర్వాలేదు ఏర్పాట్లు చురుకుగా సాగనీయండి' అన్నాడు రామారావుగారు. సమావేశం పూర్తిచేసి వీధిలో పడ్డాం.

తర్వాత రోజూ సాయంత్రం మేం నలుగురం కలుసుకుంటూనే ఉన్నాం. చుట్టాలతో కృష్ణమూర్తి యిల్లు అప్పుడే నానా గొడవగా ఉంది. రమణ పాపం చాలా శ్రమపడి నిజంగా డిటెక్టివ్‌లా చాలా పరిశోధనలు చేసేడట. సుశీల యస్. యస్. యల్. సి. పరీక్షకు యీ సంవత్సరమే వెళ్లింది. ఏమైనా ప్రేమ వ్యవహారాలున్నాయేమోనని నాలాగే అనుమానించి, చాలా శ్రమపడి సుశీలతో చదువుకున్న విద్యార్థుల దగర భోగట్టా సంపాదించేడట. కాని అందరూ ఆమె చాలా బుద్ధిమంతురాలూ, తెలివైనదీ నని ఆమె అంటే క్లాసు అందరూ గౌరవ భావంతో చూసేవారని చెప్పేరట. అతను పడిన శ్రమవల్ల యీ ఆకాశరామన్న ఉత్తరం ఏవిధమైన ప్రేమ వ్యవహారాల పర్యవసానమూ కాదని మాత్రం ఖచ్చితంగా తేలిందట. ఎవరో ఆమె అంటే అసూయ పడేవాళ్లో, ఊసుపోక వెంకిరితనానికో వ్రాసుంటారు అంటాడు. ఆ ఉత్తరం ఎక్కడనుండో పైఊరినుండి వచ్చింది కాదనీ ఊరిలో వాళ్లు వ్రాసిందేననీ అందుకు నిదర్శనం ఉత్తరం మీద స్టాంపుగాని పోస్టు ముద్రగాని లేకపోవడమేనని అంటాడు. అంతేకాదు. బుచ్చే ఆ ఉత్తరం వ్రాసి ఉంటాడని చిన్న సూచనచేసి, అయినా ఖచ్చితంగా బుచ్చి అని తేల్చి చెప్పడానికి అనుమానమేగాని నిదర్శనం ఏమీ లేదంటాడు. ఈ పరిశోధనల సారాంశం వాళ్ల మేనమామకు కూడా చెప్పకుండా నా ఒక్కడికే చెప్పేవాడు.

ఉత్తరం వ్రాసిన వ్యక్తి ఎవరో తెలియకుండానే పెళ్లిరోజు వచ్చింది. ఎంత ధైర్యం వహించినా కృష్ణమూర్తి బాధపడ్తూనే వున్నాడు. ఏమౌతుందోనని ఆందోళన చెందుతూనే వున్నాడు. రాత్రి రెండు గంటలు దాటింది. రామారావుగారు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి కృష్ణమూర్తితో ఆ విషయం చెప్పేరు. కృష్ణమూర్తిలో ఉత్సాహంలేదు. మెల్లిగా నిమిషాలు దొర్లుతున్నాయి. పెళ్లిపందిరి రకరకాల శబ్దాలతో నిండివుంది. దీపాలు కాంతివంతంగా వెలుగుతున్నాయి. కొందరు యిటూఅటూ తొందర తొందరగా తిరుగుతున్నారు. విసనకర్రలు రెపరెపలాడుతున్నాయి. అప్పుడప్పుడు ఎవరో ఒక చంటిపిల్లడు ఏడుస్తున్నాడు. పాత పరిచయాలు, కొత్త స్నేహాలు జరుగుతున్నాయి. చుట్టరికాలు తెలుసుకుంటున్నారు. ఇంకా మెలకువగా వుండగలిగిన చంటిపిల్లలు కొందరు పందిరిరాటలదగ్గర ఆడుకుంటున్నారు. వివాహ తతంగం క్రమేపీ ప్రారంభం అయింది.

రెండు గంటలూ, ముప్ఫైయిదు నిముషాలూ దాటాయి. ఇటూఅటూ తిరిగేవాళ్ల చురుకు హెచ్చింది. అల్లది తేరా అంటే యిల్లిది తేరా అని ఎక్కడుందంటే ఎక్కడుంది అని గొడవపెట్టేస్తున్నారు. రామారావుగారు హడావడిగా వచ్చి 'చూశారా! ఇంత ఆర్భాటం చేస్తే ఏ గొడవ జరగలేదు' అన్నారు. నేను కొంత పరధ్యానంమీద 'ఏ గొడవండీ?' అన్నాను. 'అదేనండీ పెళ్లికూతుర్ని పట్టుకు పారిపోతానని ప్రగల్భాలు పలికేడుకదూ! ఆ వెధవ ఎవడో' అన్నారు, ఎవరైనా వింటున్నారేమోనని పక్కకి చూస్తూ. 'అదటండీ! మంగళ సూత్రధారణ సమయానికి ఎత్తుకుపోతా నన్నాడుగాని ఇప్పుడే ఎత్తుకుపోతాననలేదే' అన్నాను. 'అవును కదండీ! ఆ మాటే మరిచిపోయాను. ఇంకా రెండూ ముప్ఫైఅయిదుకే నేమో అనుకుంటున్నాను, సరే వస్తాను' అని తను ఎక్కడ వుంటున్నారో అక్కడికి పోయి కూర్చున్నారు.

నేను మాటిమాటికి వాచీవైపూ, పెళ్లి అరుగువైపూ చూస్తున్నాను. మేం నిర్ణయం ప్రకారం ఒకొక్కరం ఒకొక్క కీలక స్థానంలో వున్నాం. మెయిన్ స్విచ్ దగ్గర ఆ సమయానికి ఎవడూ వచ్చి లైట్లు ఆర్పేయకుండా ఒక నమ్మకమైన మనిషిని వుండమన్నాం. పురోహితుడు మంగళసూత్రాలూ అక్షతలూ పట్టుకొని పెద్దలందరి దగ్గరకు వెళ్తున్నాడు. పెద్దలందరూ మంగళసూత్రాలు చేతితో తాకి కొన్ని అక్షతలు తీసుకుంటున్నారు. నేనూ అక్షతలు పుచ్చుకుని నిలబడ్డాను. పురోహితుడు మంగళసూత్రాలు పెళ్లి అరుగువైపు పట్టుకొనివెళ్లేడు. నేను పెళ్లికూతురు కూర్చున్నవైపు తదేక దీక్షగా చూస్తున్నాను. నీలిరంగు బనారసుచీర, ఆపైన నల్లటి పొడుగాటి జడ, జడమీద పువ్వులూ ఇంకా ఏవో అలంకారాలు కనపడ్తున్నాయి. క్రమేపీ పెళ్లికూతురు కూర్చున్నచోట తెల్లటి మచ్చలా కనపడ్డది. ఏదో నల్లటిమచ్చ ఆ తెల్లటి మచ్చకంటే పొడుగ్గావచ్చి దానిని కప్పేసింది. పెళ్ళికూతురు ఏమైపోయినట్టు? కళ్లు గట్టిగానులిమి చూసేను. పెళ్లికూతురు పెళ్లికూతురులాగే తలవంచుకుని కూర్చుంది. పెళ్ళికొడుకు మంగళసూత్రం కట్టేసి కాబోలు తన యథాస్థానంలోకి పోయి కూర్చుంటున్నాడు. ఇంకొకసారి కళ్లు తుడుచుకుని చూసేను. అందరూ వధూవరులమీద అక్షతలు జల్లుతున్నారు. మందహాసంతో ఉత్సాహంగా

నేను నా చేతిలో అక్షతలు వాళ్ళమీద జల్లేను.

పెళ్ళిపీటలమీద జరగవలసిన తంతుపూర్తి కావస్తున్నది. నేనూ, రమణ, రామారావుగారూ విజయగర్వంతో కృష్ణమూర్తి స్టడీ రూములోకి వెళ్ళేం. పెళ్ళికోసం గదులు ఖాళీచేయవలసి రావడాన్ని కాబోలు గది నిండా మంచాలూ, పెట్టెలూవున్నాయి. ఒక పక్క గాజు అద్దాల బీరువాల్లో మాత్రం కృష్ణమూర్తి కొనుక్కున్న పుస్తకాలున్నాయి. అతను ధనవంతుడవడాన్ని, బి.ఏ. వరకు చదివినవాడవడాన్ని, వేరేగా పనిచేయ నవసరం లేకపోవడాన్ని రకరకాల పుస్తకాలు కొంటుంటాడు. తరచూ ఏదో ఒక పుస్తకం చదువు కుంటుంటాడు. నేనూ, రామారావుగారు గది మధ్య టేబిలు దగ్గర వున్న కుర్చీల్లో కూర్చున్నాం. రమణమాత్రం బీరువాల దగ్గరకు వెళ్ళి పుస్తకాలు చూస్తున్నాడు. ఇంతలో కృష్ణమూర్తి కూడా లోపలికి వచ్చేడు, 'అమ్మయ్య! ఇప్పుడు ప్రాణాలు కుదుటపడ్డాయి' అనుకుంటూ.

'ఏమండీ! మీరు డిటెక్టివ్ నవలలు ఏమైనా చదువుతారా' అన్నాడు రమణ కృష్ణమూర్తి నుద్దేశించి.

'ఇప్పుడు తక్కువగాని కాన్నాళ్ళక్రిందట కనబడిన డిటెక్టివ్ నవలల్లా చదివేను. ఇప్పటికీ చాల తెలుగుడిటెక్టివ్ నవలలు నా దగ్గర వున్నాయికూడా'

'డిటెక్టివ్ నవలలంటే జ్ఞాపకం వచ్చింది. డిటెక్టివ్ రమణబాబూ! భయంకర నారీచోర్ ఎవరో తేలిందా' అన్నారు రామారావు. గుమ్మందగ్గరనుండి ఎవరో వెళ్ళినట్టయింది. అటు పక్క చూసేను బుచ్చి వెళ్ళిపోతున్నాడు.

'ఏం! పోలీసు ఉద్యోగులు కదా దొంగను పట్టుకోలేక పోయారా?' అన్నాడు రమణ.

ఎప్పుడూ మరి డిటెక్టివ్ నవలల్లో యిన్‌స్పెక్టర్ దొంగను పట్టలేకపోవడం, డిటెక్టివ్ పట్టేయడం మామూలేకదటోయ్. అందుకే నేనంత శ్రమపడలేదు అపరాధ పరిశోధకుడివి నువ్వున్నావుకదా అని'

'అదే ఆశ్చర్యంగా వుంది. ఉత్తరం వ్రాసి అంతటా హడలగొట్టిన దెవరా అని ఎంత ఆలోచించినా ఎవరో, ఎందుకు వ్రాశారో తెలియడంలేదు' అన్నాడు కృష్ణమూర్తి.

'ఉత్తరం వ్రాసిందెవరో నేను చెబుతాను కాని నాకు ఒక హామి యివ్వాలి' అన్నాడు రమణ. నేను ఆశ్చర్యపోయాను. దొంగ ఎవరో అతను చెప్పకముందే పోల్చుకుని చెప్పదామని ఆలోచిస్తున్నాను. రామారావుగారు, కృష్ణమూర్తి రమణకేసే చూస్తూ వుండిపోయారు.

'ఏం! హామీయిస్తాలా మరి!'

'ఓ! ఏమిటి చెప్పండి!'

'మీరు డిటెక్టివ్ నవలలు మొట్టమొదట్లో చదివినప్పుడు ఆలోచనలు జ్ఞాపకం వున్నాయా? మీరు ఆ నవలలో లాగ ఉత్తరాలు వ్రాసి యెవరినైనా భయపెడదామని అనుకునేవారా?'

'అలాగే సరదాకి ఎవరో యీ ఉత్తరం వ్రాసేడంటావ్. అది నువ్వు చెప్పేదేమిటి? నేను మొదట్లోనే అన్నానుకదూ ఎవడో పెంకితనంగా వ్రాసివుంటాడని' అన్నారు రామారావు.

'ఎవరో ఏమిటి యీ రమణ మహానుభావుడే వ్రాసివుంటాడు. ఇప్పుడు తమాషాలు కోరి నిజం బయటపెట్టేద్దామని తాపత్రయ పడుతున్నాడు. లేకపోతే చిన్నతనంలో అంతలా మసలిన యీ యిల్లు ఎందుకు మరిచిపోతాడు, వచ్చిన వెంటనే రాకపోవడానికి. ఏమీ ఎరగనివాడిలా మర్నాడు వాళ్ళ మావయ్యతో వస్తే ఆ ఉత్తరం తనే ఎప్పుడో వచ్చి ఎవరూ లేనప్పుడు గదిలో టేబిలుమీద పడేసినట్టు తెలియకుండా వుంటుందని వేసేడు ఎత్తు' అనుకున్నాను నేను.

'అంచేత ఉత్తరం వ్రాసిన వ్యక్తిని కోప్పడ్డం గాని, కొట్టడం గాని ఏమీ చెయ్యనని హామీ యిస్తే అతని పేరు చెబుతాను' అన్నాడు రమణ,

'అలాగే. ఇంతకీ ఎవరు!'

'చెబుతాగాని మీరు ఏమీ అనుకోపోతే బుచ్చిని ఒకసారి పిలవండి.'

కృష్ణమూర్తి బుచ్చిని పిలిచేడు. పెళ్ళి హడావడిలో వుండడాన్నో, నిద్రలేక పోవడాన్నో బుచ్చి మొహం కళావిహీనంగా వుంది. చలాకీగా లేడు. పిలిస్తే కాదనలేక వచ్చినట్టు కనపడ్డాడు.

'చూడు బుచ్చీ! నువ్వు క్లాసు పుస్తకాలు కాక పైపుస్తకాలు ఏమైనా చదువుతావా? అదే పనిగా క్లాసు పుస్తకాలు చదువుకుంటావా?'

బుచ్చి కృష్ణమూర్తి వైపు చూసి మళ్ళీ రమణవైపు చూసేడు. జవాబియ్యలేదు.

'మీ మావయ్య ఏం అనరులే చెప్ప భర్వా లేదు' అన్నాడు రమణ.

'చదువుతానండీ పత్రికలూ అవీనూ'

'డిటెక్టివ్ నవలలు కూడా చదువుతావు కదూ?'

'అవునండీ'

'ఈమధ్య ఏదైనా డిటెక్టివ్ నవలు చదివావా? మంచిమంచి నవలలున్నట్టున్నాయి కదూ యింట్లో.'

'అవునండీ యీమధ్య ఒకటి చదివేను.'

'నారంరోజుల క్రిందట కదూ చదివేవు'

'ఆ! ఆ! మీకెలా తెలిసిందండీ. నేను చాటుగా మేడమీద గదిలో చదువుకుంటేను'.

'సరే గాని 'భయంకర నారీచోర్' అంటే ఏమిటి?'

బుచ్చి తెల్లపోయి కొద్దిసేపు పోయాక జవాబు చెప్పేడు, 'నారీ అంటే స్త్రీ అండి, చోర్ అంటే దొంగన్నమాట. ఆడవాళ్ళను ఎత్తుకుపోయే దొంగ అని అర్థం'.

'నీకు హిందీ వచ్చా?'

'ఆ! మాకు నేర్పుతున్నారండి'

'సరే నువ్వు వెళ్ళి పడుకో. రాత్రి అంతా నిద్రలేదు'

'ఎందుకో పిలిచేరు'

'అవును. కాని మర్చిపోయేను మాటల్లో. రేపు చెబుతానులే వెళ్ళి పడుకో' అన్నాడు రమణ. బుచ్చి వెళ్ళిపోయేడు.

'ఇప్పుడు ఎవరో తెలిసిందాండి; భయంకర నారీ చోరుడు!'

బుచ్చే నని అందామనుకున్నాను గాని ముందె నేను అనడం ఎందుకని వూరుకున్నాను.


'ఇంకెవరు బుచ్చే' అన్నారు రామారావుగారు.

'ఎవరూ! వీడే! వాడు పెంకివెధవ అని తెలుసును గాని, వాడే వ్రాసి వుంటాడని నాకు అనుమానం కలగలేదండీ! మీరెలా పోల్చారూ?' అన్నాడు కృష్ణమూర్తి రమణ నుద్దేశిస్తు.

'పోల్చడానికేముందండీ! ముందు ఉత్తరం పరీక్షగా చూసేను. ఎక్కడా పోస్టు ముద్ర లేదు. స్టాంపులేదు. అంచేత వూరిలో వున్న వారి పనే నని అనుమానం కలిగింది. కవరు కూడా ఆహ్వానాలవీ పంపేదానిలానే వుంది కాని మామూలు కవరు కాదు. లోపల ఉత్తరం చూసేను. ఎఱ్ఱరంగు ఉల్లిపొర కాగితం అది. అది చూడగానే పెళ్ళిళ్ళలో వెండి బంగారు సామాను కొన్నప్పుడు చుట్టియిచ్చే ఉల్లిపొరకాగితం జ్ఞాపకం వచ్చింది. లేదా పందిరిరాటలకు అంటించడానికి తెచ్చిందైనా అయివుంటుందని అనుకున్నాను.

కవరుకు ఎక్కడైనా పసుపు అంటించి

(56-వ పేజీ చూడండి)



## ★ పాటలా - పాటలగంధులు ★

అని వాపోతాడు. క్రమముగా తనకంటె ఘనులు రఘువంశములో ఉద్భవించనున్నారని తెలిసికొంటాడు. ఒక్క ఉదుటున అంతఃపుర ప్రవేశము చేస్తాడు—చిరునవ్వులలో వీగ్గద్గాంతరలు అతడికి మైమరపు కలిగిస్తాయి. ఇది సీతాదేవి వేవిళ్లపాట.

రావణ వధానంతరము వెన్నెల బయలున తీర్చిన నిండుకొలువులో, శ్రీరామచంద్రుని సన్నిధిలో లక్ష్మణస్వామి నవ్విన నవ్వు సభ్యులనేకులకు ఆత్మపరీక్షకు ఆకరమైనది వారందరూ సిగ్గుపడి తలలు వంచుకొంటారు. పాపమతడు వీరందరినీ చూసి నవ్వలేదు. పద్నాలుగేళ్ళ వనవాసములో అన్నా వదినెల పాదసేవ చేస్తూ, ఒక్కనాడయినా కన్నుమూసి ఎరుగడు. అయోధ్యకు తిరిగి వెళ్ళిన తరువాత తనను ఆవహించవలసినదని నిద్రాదేవికి ఆన పెట్టాడు. అతడు పెట్టిన గడువు పూర్తి అయినది కాబోలు ఆ నిండుకొలువులోవున్న లక్ష్మణస్వామిని నిద్రాదేవి ఆవహించింది. అతడికి నిద్ర తూగి కంటిమీదికి వచ్చింది. ఆసమయములో అతడు నవ్విన నవ్వు శ్రీరామచంద్రునకు ఆగ్రహ కారణమయినది; వెంటనే తమ్ముని తల నరకటానికి సిద్ధపడ్డాడు ఆ సమయములో సీతమ్మ తన చల్లటి చేతితో వారించక పోయినట్లయితే భ్రాతృవధ జరిగిపోయేదే. నిదానముగా నవ్వుకు కారణము తెలిసికొన్న శ్రీరాముడు తన తొందరపాటుకు విచారిస్తాడు. అతడికి కన్నీరు జలజల రాలుతుంది. కంటిమీద కునుకు లేకుండా తనను సేవించిన సోదరుడి ఋణము తీర్చుకోవటము సామాన్యమా? తన తప్పిదాన్ని వసిష్ఠులకు తెలిపి పరిహారమేమని అడుగుతాడు. దీనికి పాదము లంటటమే పరిహారము - కాని - లక్ష్మణుడు చిన్నవాడు కనుక ప్రత్యక్షముగా అతడి పాదాలను శ్రీరాముడు అంటరాదు. లక్ష్మణస్వామి చిత్రాన్ని వ్రాయించి, ఆ చిత్రములోని పాదాలను శ్రీరామచంద్రుడు తాకి తనపాపము పోగొట్టుకోవచ్చునని గురువులు ఉపాయము చెప్పతారు. ఇది లక్ష్మణ దేవరనవ్వు

ఊర్మిళాదేవి నిద్ర, కుచ్చలకథ, సీతా కళ్యాణము, శ్రీరామ పట్టాభిషేకము, సీతారాముల వనవాసము, సీత ఆనవాళ్లు, సీత అగ్నిప్రవేశము మొదలైన రామాయణపు పాటలేకాకుండా ధర్మాంగద చరిత్రలంకా యాగము మొదిలైనవి అనేకపాటలు ప్రచారములో వున్నాయి. స్త్రీలపాటలలో విడివిడి పదాలవంటి పాటలుకొన్ని, కథాగేయాలుకొన్ని ఉన్నాయి. ఈ పాటలన్నీ ఒక్కొక్కటి జాతిరత్నము - ఆణిముత్యము. ఈ పాటలలో స్త్రీమూర్తి ఆదర్శగృహిణిగా, మాతగా, సోదరిగా మనకు సాక్షాత్కరిస్తుంది. ఆమె, సంభాషణాచాతుర్యము, రసజ్ఞత, పెద్దలయెడ భయభక్తులు, పిన్నలయెడ మున్నవకల విజ్ఞానాలు.

పద్య కవిత్వము లేనికాలములో వెలసిన ఈ పదకవిత్వము, వాక్సాహిత్యముగా ప్రజాసేవ చేసింది. ఆ కాలపు ప్రజాసాహిత్యమూ ఇదే ప్రచార సాహిత్యమూ ఇదే. ఈ వాఙ్మయాన్ని పునరుద్ధరించవలెనని పండితులనేకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పాటలలో రామాయణానికి సంబంధించిన పాటలను సేకరించి హైదరాబాదులోని ఆంధ్ర సారస్వత పరిషత్తు ఒక సంపుటిని ప్రచురించింది. మిగతా పాటలను కూడా సేకరించి ఈ విధముగానే సంపుటీకరించినట్లయితే వీటికి భద్రత కలుగగలదు. కాని ఈపాటలు ఆనోట ఆనోటపడి తప్పుల లతడుక లయినవి. వాటిని కొంతవరకైన—(మూలము చెడకుండా) పరిష్కరించి సంపుటీకరించటానికి భాషాసంస్థలు పూనుకోవటము సమంజసము. పరిష్కరించబడిన స్త్రీలపాటలు ఇంటింటా ప్రతి బాలిక గానము చేయటమూ, బాలికల పాఠశాలలలో ఈపాటలకు స్థానము లభించటమూ నారిజనాభ్యుదయ కరములు.

భారతీయ నాగరికతకూ సంస్కృతికీ మూలాధారమైన ఈ పాటల కర్తృత్వము స్త్రీలదికానీ పురుషులదికానీ వారు సదా స్మరణీయులు. ★

## ★ నారీచోరుడు ★

(23- వ, పేజి తరువాయి)

వుంటే మీ యింట్లో శుభలేఖలకు తెచ్చిన కవరే కొట్టేసి ఎవరో ఉత్తరం అందులో పెట్టేరనుకు నేవాణ్ని కాని అలా లేదు. అంటుచేత బుచ్చి ఆకవరు పసుపురాయక ముందే తీసేసివుండాలి. లోపల ఉత్తరం వ్రాసినకాగితం పుస్తకం మధ్య పెట్టి నున్నగా చేసిన దానిలా వుంది. ఉత్తరం వ్రాయడం తీరుకూడా అనుభవంలేకుండా డిటెక్టివ్ నవలలు చదివినతర్వాత వ్రాసినదానిలా వుంది అందుచేత ఎవరో పెద్దవయసువాళ్లు కాక చిన్నవయసువాళ్లు వ్రాసిన ఉత్తరమేనని అనిపించింది. మీరు బుచ్చి మీగదిలోకి తొంగిమాడడం అదీ చెప్పేరు. అతణ్ని అందుకే పిలిపించేను అనుమానంకొద్దీ. నా అనుమానానికి సరిపడ్తుంది అతని వయస్సు, చలాకీతనం. దస్తూరీ పరిక్షిస్తే దొంగ దొరుకుతాడనీ, ఎలానూ మీరు పనుందని పిలిచేరనీ నాకవసరం లేకపోయినా కేరమ్సు కాయిన్స తెచ్చి పెట్టమన్నాను. అదృష్టవశాత్తు అతను నోట్సు తెచ్చేడు. నోట్సులో దస్తూరీ, ఉత్తరం దస్తూరీ బుచ్చి ఫలహారాలు తేవడానికి లోపలికి వెళ్లినప్పుడు చూసేను. కాని దొంగ దొరకలేదు. నోట్సుదస్తూరి చాలా అందంగాను గుండ్రంగాను వున్న అక్షరలతో వుంటే, వుత్తరంలో కోలగా సన్నగ వున్నాయి అక్షరాలు. అంతేకాక ఉల్లిపొర కాగితం అవడంమూలాన అక్షరాలు అలుముకుపోయాయి. దస్తూరీ పోల్చుకోవడానికి వీలయిందికాదు. తర్వాత ఊళ్లో వాళ్లెవరయినా వెంకిత నానికి వ్రాశారేమో అని కొంతవరకు విషయ సేకరణకు ప్రయత్నం చేసేను. కాని ఆ ప్రయత్నంవల్ల యీ పెళ్లి విషయంలోమాత్రం అటువంటి ఉత్తరాలు రావడానికి ఆస్కారం లేదన్న విషయం దృఢంగా తేలింది. యథార్థం చెప్పాలంటే మంగళసూత్రధారణ అయ్యేవరకు ఆ ఉత్తరం వ్రాసింది బుచ్చేనని ఖచ్చితమైన నిర్ణయం చేయలేకపోయేను. ఇప్పుడు మన సంభాషణ మొదలు పెట్టేటప్పుడు గుమ్మందగ్గర బుచ్చి తచ్చాడడం కనిపెట్టేను. మీ యింట్లోకూడా డిటెక్టివ్ నవలలు హెచ్చుగా వున్నాయి. అందువల్ల బుచ్చే ఉత్తరం వ్రాశాడని యిప్పుడు ఖచ్చితంగా ఎవరైనా చెప్పగలరు. డిటెక్టివ్ నవలలు చదువుతున్న రోజులలో మీ యింట్లో యీ పెళ్లి వచ్చింది. ఈ సమయంలో తన ఉత్సాహం తీర్చుకుందామని ఆ ఉత్తరం వ్రాసి, మీరు చూస్తారో చూడక ముందే యింకెవరైనా తీసేస్తారో అని అనుమానంకల్గి మీగదిలోకి తొంగిచూసేడు, మీరు మెలకువగా వున్నారో లేదో చూద్దామని. మీరు మెలకువగా వుండడాన్ని వెంటనే దొరికిపోకుండా 'కాఫీ తెమ్మంటారా' అని అడిగేడు. కాని సరదాకి చేసిన పనైనా చాల చాకచక్యంతో చేసేడుసుమండీ. తెలివైనవాడు. చదువులో యీ ప్రజ్ఞ వుంటే చాలా గొప్పవాడవుతాడు.

'చదువుతాడండీ. ఎప్పుడూ క్లాసులో ఫస్టు వాడే' అన్నాడు కృష్ణమూర్తి.

'అదేమిటి యింకా మీవాడిమీద ఎగిరి యింట్లో చిందులు తొక్కుతారేమో అనుకుంటుంటే ఏమీ జరగనట్లు మావాడు మంచివాడులెండి అంటున్నారు' అన్నారు రామారావు.

'అప్పుడప్పుడు పైకి కోపం ప్రకటించినా వాణ్ని ఏమీఅననండి, చిన్నతనంలోనే తల్లి దండ్రుల్ని లేకుండా చేసుకున్నాడు' అన్నాడు గద్గదస్వరంతో కృష్ణమూర్తి.

'మనమిక్కడ కబుర్లు చెప్పుకుని కూర్చున్నాంగాని యింకొక 'భయంకర నారీ చోరు' డెవడైనాగాని పెళ్లికూతుర్ని ఎత్తుకు పోతూడేమో చూడండి. కథ "ఓ హెన్రీయస్ డబుల్ట్విస్ట్"లా కాగలదు' అన్నారు నవ్వుతూ రామారావు.

'ఇంక రెండురోజులలో పెళ్లికొడుకు ఎలానూ ఎత్తుకు వెళ్లిపోతాడు లెండి పెళ్లి కూతుర్ని' అన్నాడు రమణ. అందరం విరగబడి నవ్వుకొన్నాం. ★

Printed and Published for Nageswara Rao Estates Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.